

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ ప్రభుత్వ అసమర్థత, విధ్వంసం విధానాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఐదేళ్ళ వారికి చీకటి రోజులు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. అమరావతి రైతులు అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది. శుభగడియలు తలుపు తడుతున్నాయి. వైసీపీ విముక్త ఏపీ కోసం మరో 87 రోజుల పాటు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఒకే బాటలో పయనించాలి - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER




తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, కుటుంబసభ్యులకు, చైతన్యరథం పాఠకులకు సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కార్యాలయానికి సెలవు పత్రిక పునఃదర్శనం బుధవారం

## జగన్ విధ్వంస పాలన ప్రారంభించిన

# అమరావతి నుంచే త్వరలో సంక్షేమ పాలన

రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు...అమరావతే రాజధాని

టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం

'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం'

భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్

వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసిన ఇరువురు నేతలు







అమరావతి :- 'పండుగ భోగి..పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందడంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

2

2

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ, విధ్వంసక విధానాలతో చాలా నష్టపోయాం. ఐదేళ్ల చీకటి పాలనకు చరమగీతం పాడే కౌంటుడౌన్ మొదలైంది. రాక్షస చెరనుంచి రాజధాని అమరావతిని విడిపిస్తా. ఆంధ్రకు స్వర్ణయుగం ఖాయం.
- ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటలలో వేస్తూ చంద్రబాబు ఉద్ఘాటన.

వ్యర్థమాయె నీకిచ్చిన
'ఒక్క ఛాన్స్' -వరం!
జగ్-ధ్వంస విధానాన
ప్రగతి కాస్త తిరు క్షవరం!!

సమర్థంగ ముంచినావు
తెలుగుజాతి బతుకును..
ధనార్థంగ పెంచినావు
వైకా-పాకుడు వైరస్సును!!

కమ్ముకున్న కారుమబ్బు
కలకాలం ఉండలేదు..
కురచేతిని అడ్డుపెట్టి
అమరావతి -నాపలేదు!!

బాబు, పవను మాటతోన
రాష్ట్రానికి జవసత్వం
మొదలాయెను కౌంటుడౌను
భోగి-మంటలే సాక్ష్యం!!

-మహాదేవ



## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు

- చంద్రబాబు, లోకేష్‌కు ఘనస్వాగతం
- ప్రత్యేక ఆకర్షణగా దేవాన్ష్
- భోగి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న నారా, నందమూరి కుటుంబసభ్యులు
- నేడు నాగదేవతలు, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

4

# అయ్యప్పదీక్ష స్వాములు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

### ప్రత్యేక బస్సులు లేక దర్శనానికి స్వాముల ఇక్కట్లు - టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



అమరావతి, చైతన్యరథం: అయ్యప్ప దీక్ష స్వాముల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీక్షా విరమణ సమయంలోనూ ప్రత్యేక బస్సులు కేటాయించక పోవడంతో శబరిమల వెళ్లే స్వాములు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అయ్యప్పస్వామి దర్శన భాగ్యం లేక స్వాములు, భక్తులు నిరాసతో ఉంటున్నారు. ప్రభుత్వంగానీ, దేవాదాయశాఖ మంత్రిగానీ కనీసం సమీక్షలు చేసే పరిస్థితి కూడా లేదు. భక్తుల మనోభావాలతో ప్రభుత్వం ఆడుకుంటోంది. ప్రత్యేక చర్యలు లేకపోవడంతో వేలాది మంది స్వాములు, భక్తులు దర్శనం కాకుండానే

- మిగతా 6లో..

జగన్ విధ్వంస పాలన ప్రారంభించిన

# అమరావతి నుంచే త్వరలో సంక్షేమ పాలన




- రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు...అమరావతే రాజధాని
- టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం
- 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం'

భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్

- వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసిన ఇరువురు నేతలు

'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ అవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... అడుగడుగునా రాజధాని రైతులకు అవమానం సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే..అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకుంటాం. మీరు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు..అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూములిచ్చిన రైతులు పడ్డారు..అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు.



### పేదవాడు పండుగ చేసుకోలేని పరిస్థితి

పండుగ కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభుత్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది..పండుగ జరుపుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటున్నాడు. టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి...వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది..ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం.

### ఆర్థిక రాజధానిగా విశాఖ..కర్నూలులో హైకోర్ట్ బెంచ్

విశాఖను ఆర్థిక రాజధానిగా చేసే బాధ్యత తీసుకుంటాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి పూర్వవైభవం తీసుకొస్తాం. జగన్ కు ఓటేశాక అందరి నెత్తిన చేయిపెట్టి భస్మం చేస్తున్నాడు. ఇంకా బతికే ఉన్నాం..సంతోషించాలి. మళ్లీ ఒక్కటే అవకాశం ఉంది..87 రోజులు ప్రతి ఒక్కరూ ఆలోచించి కులం, మతం, ప్రాంతానికి అతీతంగా ఒకే దారికి రావాలి. వైసీపీ విముక్త రాష్ట్రంగా అంతా పని చేయాలి. పోలీసులు కూడా అరాచకాలు చేశారు..రైతులకు జిందాబాద్ కూడా పోలీసులు త్వరలో కొడతారు. ఇదే ప్రజాస్వామ్య విశిష్టత. పోలీస్ వ్యవస్థ మారాలి. దుర్మార్గుడి చేతిలో బలైపోయారు. అప్రతిష్టపాలు అయ్యారు. సంక్రాంతి సంకల్పం చేయాల్సింది మొదట పోలీసులే. మీరు మారకుంటే ప్రజలు, ప్రజాస్వామ్యమే మిమ్మల్ని మారుస్తారు. రాజధాని కోసం ఆడబిడ్డలు ఆందోళన చేస్తుంటే డ్రోన్ లు బాత్రూంల పైకి పంపారు. ఈ సమావేశానికి స్థలం ఇచ్చిన యజమాన్యాన్ని కూడా బెదిరించారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసి సీఐడీ చేసి కొట్టి జైలుక పంపారు. ఒక ఎంపీని సొంతూరు రాకుండా ఐదేళ్లుగా ఢిల్లీలోనే ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో సొంతూరు వెళ్లాల్సి వచ్చింది. ప్రభుత్వ తప్పిదాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యశస్వి అనే యువకున్ని విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అమెరికా పోకుండా అడ్డుకుని పాస్ పోర్టు లాక్కున్నారు.

### రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్

అమరావతి ఒక వర్గం, కులం, మతానిది కాదు..అన్ని వర్గాలకోసం అమరావతి ఉంది. ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే విధంగా తెలంగాణ ఉందంటే దానికి 25 ఏళ్ల క్రితం వేసిన పునాది. మా ఆలోచన ఒకటే..తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలి. 2047 నాటికి తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలన్నదే మా ఆశయం. ఈ పండుగ 3 రోజులు సంకల్పం చేయండి. ఈ మానసిక రోగిని వదిలించుకోవడం మన బాధ్యత. సాధారణ మానవులు అయితే ఎవరూ ఇలాంటి పాలన చేయరు..మానసిక రోగులు మాత్రమే చేస్తారు. పోలీసులు యాక్షన్ తీసుకోవాల్సింది..మానసిక రోగిపైనే..పేదలపై కాదు. రాబోయే రోజుల్లో ఇక్కడే సంక్రాంతి జరుపుకుంటాం. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నాడు." అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...

"నాలుగేళ్లుగా రాష్ట్రానికి పీడపట్టింది...ఆ పీడ వదిలే సమయం వచ్చింది. రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో కాల్చివేశాం. మీ కష్టాలు నాకు తెలుసు..మీపై జరిగిన దాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన, లాఠీలతో కొట్టిన ఘటనలు నన్ను కలిచివేశాయి. మీ ఆవేదన చూడలేకనే టీడీపీ-జనసేన కలిశాయి. ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నాం..ఏ ఉద్దేశ్యంతో మీరు రాజధానికి భూములిచ్చారో దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. బంగారం లాంటి రాజధాని నిర్మించుకుందాం. ప్రతి సారి జై అమరావతి అన్నప్పుడల్లా జై ఆంధ్ర నినాదాన్ని కూడా లేవనెత్తాలి. జై అమరావతి అన్న ప్రతిసారి అది అమరావతి సమస్యగా అనుకుంటున్నారు..కానీ ఇది 5 కోట్ల మంది సమస్య. మీకొచ్చిన కష్టం శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వాసులకు రావొచ్చు..కడపలోని పులివెందుల వాసులకూ రావొచ్చు. యువజన శ్రామిక రైతు అని పార్టీలో పేరు పెట్టుకున్నారు తప్ప..రైతులకు ఏమీ చేయలేదు.

### టీడీపీ-జనసేన ప్రభుత్వంతో బంగారు భవిష్యత్తు

రాజధాని రైతులకు మొదట ద్రోహం చేశారు, భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేశారు. ఐదేళ్లుగా డీఎస్సీ లేదు..కానిస్టేబుల్ నోటిఫికేషన్ లేదు. ఉపాధి అవకాశాలు లేవు. మీకు కౌలు రాకుంటే మేము పోరాడాం. మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రానికి చీకటి భవిష్యత్తు వస్తుందనే టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. రెండు పార్టీలు కలవకూడదు అని ప్రయత్నం చేశారు. సుస్థిర ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తు ఇస్తాం. జనసేన రైతులకు అండగా ఉంటుంది..కౌలు రైతులకు స్వయంగా లక్ష దాకా అందించాం. యువత, మహిళలు, రైతులు, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నా. తెలంగాణ ప్రజలకు కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నా. వచ్చే యేడాది టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ఇక్కడే సంక్రాంతి సంబరాలు చేసుకుందాం." అని పవన్ కళ్యాణ్ అన్నారు.



## వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభం

భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమరావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారంభమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతున్నాయి. రాజకీయ హింస, అక్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూడా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టారు..ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి. తర్వాత సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశు సంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం.

## ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది

కూల్చడం తప్ప..నిర్మిచడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు..పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే... 106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకోలేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచివాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపోతున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు. 3 రాజధానుల పేరుతో విశాఖ పోతున్నామంటున్నారు. రాజధాని రైతుల గెలుపు 5 కోట్ల ఆంధ్రులు, తెలుగుజాతి గెలుపు. తెలుగుజాతి కోసం మీరు త్యాగం చేశారు...మీ త్యాగం వృధా కాదని అకాంక్షిస్తున్నా. 3 రాజధానులు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఎన్నికల ముందు అమరావతి రాజధానిగా ఉంటుంది..ఇక్కడే ఇళ్లు కట్టుకుంటున్నా అన్నాడు. కానీ అధికారంలోకి రాగానే 3 ముక్కలాట ఆడుతున్నాడు.











రాజధాని
గ్రామం మందడంలో
జరిగిన భోగి వేడుకల్లో
టీడీపీ అధినేత
నారా చంద్రబాబు నాయుడు,
జనసేన అధినేత
పవన్ కళ్యాణ్









# నారా వారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

- చంద్రబాబు, లోకేష్‌కు ఘనస్వాగతం
- ప్రత్యేక ఆకర్షణగా దేవాన్ష్
- భోగి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న నారా, నందమూరి కుటుంబసభ్యులు
- నేడు నాగదేవతలు, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



నారావారిపల్లె, చైతన్యరథం: నారా వారి పల్లెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమ స్వగ్రామమైన నారావారిపల్లెకు చేరుకున్నారు. వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కాగా ప్రతి ఏడాది నారావారిపల్లెలో నారా,నందమూరి కుటుంబసభ్యులు సంక్రాంతి సంబరాలను జరుపుకుంటారు. ఈ ఏడాది కూడా అలాగే ఈ రెండు కుటుంబాల సభ్యులు అక్కడకు చేరుకున్నారు. శుక్రవారమే చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, ఆమె సోదరి లోకేశ్వరి, బంధువులు కంఠమనేని శ్రీనివాస్ తదితరులు నారావారిపల్లెకు చేరుకోగా శనివారం చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, సోదరుడు నందమూరి రామకృష్ణ, చిన్న కుమార్తె తేజస్విని, నారా రామ్మూర్తి నాయుడి సతీమణి ఇందిర శనివారం మధ్యాహ్నం నారావారిపల్లెకు చేరుకున్నారు. సోమవారం ఉదయం సినీ నటుడు నారా రోహిత్ రానున్నాడు. ఆదివారం ఉదయం భోగీ సంబరాల్లో నారా, నందమూరి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పొద్దునే భోగీ మంటల చుట్టూ ఉత్సాహంగా తిరిగారు. ఆ తర్వాత గ్రామంలో జరిగిన ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమాల్లో లోకేష్ కుమారుడు దేవాన్ష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను నందమూరి రామకృష్ణ, స్థానిక టీడీపీ నేతలు భోగి మంటల్లో వేశారు. ఆదివారం రాత్రికి కుటుంబసభ్యులంతా నారావారిపల్లెలోనే బస చేయనున్నారు. సోమవారం ఉదయం నాగదేవతలకు, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించనున్నారు. అనంతరం సోమవారం మధ్యాహ్నం చంద్రబాబు హెలికాప్టర్‌లో తిరిగి ఉండవల్లికి చేరుకుంటారు.













# భోగి మంటల్లో చీకటి జీవోలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేక జీవోల దగ్ధం

వైసీపీ కీడు తొలగాలి... ఏపీ వెలగాలి అంటూ నినాదాలు

పెద్దఎత్తున భోగి మంటలు వేసిన టీడీపీ- జనసేన శ్రేణులు



అమరావతి (చైతన్యరథం): కీడు తొలగాలి... ఏపీ వెలగాలి అంటూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం - జనసేన శ్రేణులు భోగి వేడుకలు నిర్వహించాయి. భోగి సందర్భంలో భాగంగా వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక జీవోలను మంటల్లో వేసి దహనం చేశారు. అబద్ధపు హామీలతో జగన్ గద్దెనెక్కారు... ఒక్కఛాన్స్ అంటూ వచ్చి రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న జగన్ ను... శాశ్వతంగా ఇంటికి పంపించే వరకు ప్రజలు, కార్యకర్తలు విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

[illegible]



[illegible]



## సైకో పోవాలి... సైకిల్ రావాలి అంటూ కోస్తాలో నిరసనలు

[illegible]



[illegible]

## స్వర్ణయుగం రావాలంటూ ఉభయగోదావరి జిల్లాల్లో శ్రేణుల భోగి మంటలు

[illegible]





[illegible]

## అబద్ధపు హామీలతో మోసం చేశారంటూ మండిపడ్డ రాయలసీమ నేతలు

[illegible]



[illegible]







# కీడు తొలగాలి... ఏపీ వెలగాలి

చైతన్యరథం


తిరుపతిలో జీవోలు దగ్ధం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


జీవోలను భోగి మంటల్లో వేస్తున్న నరసింహ యాదవ్


వినుకొండలో జీవీ ఆధ్వర్యంలో జీవోల దగ్ధం


శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జీవోలు భోగి మంటల్లో వేస్తున్న టీడీపీ, జనసేన నేతలు


తొట్టంబేడు మండలం కావరం గ్రామంలో ప్రభుత్వ జీవోలు దగ్ధం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


తంబళ్లపల్లెలో జీవోలు మంటల్లో వేస్తున్న దృశ్యం


డోన్ లో ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన


సత్యవేడులో జీవోలను దగ్ధం చేస్తున్న కార్యకర్తలు


గుంతకల్లులో ప్రభుత్వ జీవోల దగ్ధం చేస్తున్న కార్యకర్తలు


అనంతపురం అర్బన్ లో వైకుంఠం ప్రభాకర్ ఆధ్వర్యంలో జీవోల దగ్ధం


జంగారెడ్డిగూడెంలో భోగి మంటల్లో జీవోల దగ్ధం


శింగనమలలో బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవోలు దగ్ధం చేస్తున్న చిత్రం


ఏపీకి పట్టిన కీడు తొలగిపోవాలని భోగి మంటలు


భోగి మంటల్లో జీవోలు తగలబెడుతున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు కుటుంబ సభ్యులు, కార్యకర్తలు


పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ధర్మవరంలో భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలు దగ్ధం చేస్తున్న చిత్రం

# రాష్ట్రానికి పట్టిన కీడు పోవాలి...





చింతలపూడిలో జీవోలు దగ్ధం చేస్తున్న చిత్రం



నందిగామలో తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో భోగి మంటలు



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో జీవోల దగ్ధం



గుడివాడలో భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలను తగలబెడుతున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వెనిగండ్ల రాము



విజయవాడ సింగ్‌నగర్‌లో భోగి మంటల్లో జీవోలు వేస్తున్న బొండా ఉమామహేశ్వరరావు



మాడుగుల నియోజకవర్గంలో ప్రభుత్వ జీవోలు భోగి మంటల్లో వేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



నర్సీపట్నంలో జీవోలు దగ్ధం చేస్తున్న నాయకులు



పెడనలో ప్రభుత్వ జీవోలను దగ్ధం చేస్తున్న కాగిత కృష్ణ ప్రసాద్ పార్టీ కార్యకర్తలు



రైల్వేకోడూరులో ప్రభుత్వ జీవోల దగ్ధం చేస్తున్న కార్యకర్తలు



తిరుపతిలో ప్రభుత్వ జీవోలను దగ్ధం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్టీ కార్యకర్తలు




కళ్యాణదుర్గంలో ప్రభుత్వ జీవోలు మంటల్లో వేస్తున్న చిత్రం



రాయదుర్గంలో జీవోలు భోగి మంటల్లో వేసి నిరసన తెలుపుతున్న మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు తదితరులు



వెంకటగిరి పట్టణంలో జీవోలు దహనం చేస్తున్న కురుగొండ్ల



పూతలపట్టులో భోగి మంటలు వేసి ప్రభుత్వ జీవోలు దగ్ధం చేస్తున్న కార్యకర్తలు



ఆదోనిలో మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ జీవోలు దహనం చేస్తున్న కార్యకర్తలు

# సైకో పోవాలి... చంద్రన్న రాజ్యం రావాలి





చిత్తూరులో ప్రభుత్వ జీవోలను దహనం చేస్తున్న కార్యకర్తలు



భోగి మంటల్లో జీవోలు వేస్తున్న నరసరావుపేట నేతలు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో జీవోల దగ్ధం



పొన్నూరులో ప్రభుత్వ జీవోలు దగ్ధం చేస్తున్న బొరగం శ్రీనివాసులు, టీడీపీ కార్యకర్తలు



పాడేరులో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీవోలు దహనం చేస్తున్న దృశ్యం



ఉంగుటూరులో గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలు వేస్తున్న కార్యకర్తలు



ప్రభుత్వ జీవోలు భోగి మంటల్లో వేస్తున్న యువనేత చింతకాయల విజయ్, తదితరులు



పాణ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ జీవోలను దగ్ధం చేస్తున్న గౌరు చరితారెడ్డి దంపతులు



భోగి మంటల్లో జీవోలు వేస్తున్న గండి బాబ్జీ, తదితరులు



పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ జీవోలను దగ్ధం చేస్తున్న కోళాడ రాజబాబు



కర్నూలులో టీజీ నాయుడు ఆధ్వర్యంలో జీవోల దగ్ధం



రంపచోడవరంలో జీవోలు దహనం చేస్తున్న వంతల రాజేశ్వరి తదితరులు



మడకశిరలో జీవోలు దహనం చేస్తున్న దృశ్యం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవోలు వేస్తున్న కార్యకర్తలు



జగ్గంపేటలో భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలు దగ్ధం చేస్తున్న జ్యోతుల నెహ్రూ, కార్యకర్తలు

# అరాచక పాలన పోవాలంటూ చీకటి జీవోలు దహనం


జీవోలు దగ్ధం చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే చినరాజప్ప


సామర్లకోటలో భోగి మంటలు


కొత్తపేటలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో


రామచంద్రాపురంలో రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జీవోలు దగ్ధం చేస్తున్న కుటుంబ సభ్యులు


కురుపాంలో తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవోల దగ్ధం


అనపర్తిలో ప్రభుత్వ జీవోలు దహనం చేస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


మండపేటలో భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలను దహనం చేస్తున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు


పార్వతీపురం మన్యంలో జీవోలు దగ్ధం చేస్తున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు


చంద్రగిరిలో జీవోలు భోగిమంటల్లో వేస్తున్న చిత్రం


ప్రభుత్వ జీవోలను భోగి మంటల్లో వేస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు


అమలాపురంలో ఐతాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో


చీకటి జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన తెలుపుతున్న దొమ్మలపాటి రమేష్ తదితరులు


పిగన్నవరం అంబాజీపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రభుత్వ జీవోలను దహనం చేస్తున్న మొహమ్మద్ నసీర్, కార్యకర్తలు


గిద్దలూరులో టీడీపీ నేత అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవోలు తగలబెడుతున్న దృశ్యం


ప్రజలందరికి
సంక్రాంతి
శుభాకాంక్షలు
TEAM YELLOW